కొడంగల్ : పట్టణంలో జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ

వికారాబాద్ కోర్టు ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్

బొంరాస్‌పేట : చెట్టుపల్లితండా కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన

స్వాతంత్ర్య సంబురం

పరిగి : క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్ జిల్లావ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం వాడవాడలా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలపై మువ్వన్నెల జెండాలను ఎగుర వేసి రాష్ట్ర, జాతీయ గీతాలను ఆలపించి గౌరవ వందనాన్ని సమర్పించారు. త్యాగధనులను స్మరించుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వీధులగుండా దేశ నాయకుల నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. దేశ నాయకుల వేషధారణల్లో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. తాండూరు మున్సిపల్ ఆవరణలో 100 ఫీట్ల ఎత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గోల్కొండ కోటలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బొంరాస్‌పేట మండలం నాందార్‌పూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున ఒగ్గు కళా సేవా సమితి చేపట్టిన ఒగ్గుడోలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఉత్సవాల్లో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- వికారాబాద్ జిల్లా న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

తాండూరు : విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


తాండూరు : జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

తాండూరు: భద్రేశ్వర ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక అలంకరణ

కొడంగల్ : దేశనాయకుల వేషధారణ చిన్నారులతో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

పరిగి : తన నివాసం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


వికారాబాద్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగరవేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్ : ఎస్పీ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

బంట్వారం : పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న చైర్మన్ రామచంద్రారెడ్డి

పెద్దేముల్ : మండల పరిషత్ కార్యాలయం వద్ద..

మర్పల్లి : ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీవో సుశీల్ కుమార్, అధికారులు, నాయకులు

బంట్వారం : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

దోమ : పీఏసీఎస్ కార్యాలయం ఎదుట..

కులకచర్ల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం

చౌడాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రభులు

పూడూరు : తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించి వందనం

విద్యార్థినులకు చెక్కులు పంపిణీ చేస్తున్న బ్యాంకు మేనేజర్ సిద్ధం మహేందర్

చెక్కుల పంపిణీ

నవాబుపేట, ఆగస్టు 15 : బ్యాంక్ అంటే వ్యాపార లావాదేవీలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ తన వంతు పాత్ర నిర్వహిస్తుందని పులుమామిడి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సిద్ధం మహేందర్ అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చించల్‌పేట గ్రామంలోని హైస్కూల్ విద్యార్థినులకు చెక్కులు పంపిణీ చేశారు. కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం కింద ఐదు ఆరు ఏడు తరగతుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ.3000 చొప్పున, 8 9 తరగతుల వారికి రూ.5000 చొప్పున మొత్తం ఆరు మందికి చెక్కులను అందజేసినట్లు బ్యాంకు మేనేజర్ చెప్పారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం పాండు, బ్యాంకు సిబ్బంది భాస్కర్, నాయకులున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటాం

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి


నాగేందర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 15 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మంబాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పల్లె నాగేందర్ తండ్రి పల్లె నర్సయ్య ఈ నెల 6న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రోహిత్‌రెడ్డి నాగేందర్ కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి రోహిత్‌రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని ప్రతి కార్యకర్త కుటుంబానికి తాను అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇబ్రహీం, సజ్జాద్, అనంతయ్య, గౌస్, దుగ్గాపూర్ మాజీ సర్పంచ్ పాషా, కార్యకర్తలున్నారు.

అధికారులకు సన్మానం

తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వెళ్లిన డీటీ రవికుమార్, ఆర్ఐ రవిచారి, సర్వేయర్ దేవేందర్, సీనియర్ అసిస్టెంట్ మమతలను తహసీల్దార్ పద్మావతి, ఆర్ఐ శిరీష, సిబ్బంది సన్మానించారు. - బొంరాస్‌పేట, ఆగస్టు 15

అమెరికా నుంచి వచ్చిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

నేవీ సిగ్నల్ రాడార్ పనులకు త్వరలో శంకుస్థాపన

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, ఆగస్టు 15 : దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న నేవీ సిగ్నల్ రాడార్ కేంద్రం పనులను సీఎం రేవంత్‌రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వారం రోజులపాటు అమెరికా పర్యటన ముగించుకొని గురువారం నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యేకు పూడూరు మండలం అంగడిచిట్టంపల్లి స్టేజీ, మన్నెగూడ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో నేటికి రూ.260 కోట్లు రైతులకు రుణమాఫీ అయినట్లు తెలిపారు. ఇప్పటికీ రుణమాఫీ కాని రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు పరిశీలిస్తునట్లు తెలిపారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ నుంచి నస్కల్, పరిగి, దోమ, దాదాపూర్, కోస్గి, నారాయణపేట్, మక్తల్, కొడంగల్ మీదుగా కృష్ణ రైల్వే ఏర్పాటు చేస్తామన్నారు. పాల మూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై లక్ష్మీ దేవిపల్లి వద్ద పనులను త్వరగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అమెరికా పర్యటనలో రూ.31వేల కోట్ల పనుల అభివృద్ధి పనులకు ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. నేవీ సిగ్నల్ రాడార్ ఏర్పాటు రోజు దామగుండంలోనే భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులున్నారు.

కులకచర్ల పంచాయతీ కార్యదర్శిగా భాస్కర్‌గౌడ్

కులకచర్ల, ఆగస్టు 15 : కులకచర్ల పంచాయతీ కార్యదర్శిగా భాస్కర్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారు. పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామ పంచాయతీ నుండి కులకచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన భాస్కర్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం కులకచర్ల మండల నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కులకచర్ల గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ.. కులకచర్ల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

బషీరాబాద్, ఆగస్టు 15 : దళిత మహిళను వేధింపులకు గురిచేస్తున్న బషీరాబాద్ ఎస్సైపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నవల్గా గ్రామానికి చెందిన నరేశ్ మండలంలోని మరో గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి పారిపోయాడని, ఈ సంఘటనలో నరేశ్ తల్లి లోవాడ కళావతిని ఎస్సై స్టేషన్‌కు పిలిపించుకొని చిత్రహింసలకు గురిచేస్తున్నాడన్నారు. అక్రమ కేసులు పెడతాం.. నీ కొడుకు ఎక్కడ ఉన్నాడో చెప్పాలని వేధింపులకు గురి చేస్తూ బెదిరిస్తున్నాడన్నారు. ఎస్సైపై చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాండూరు డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available,
ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రియాములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.